ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

శుక్రవారం 15-05-2026 పేజీలు : 16

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠాని అదుపులోకి తీసుకున్న కల్లూరు పోలీసులు



4 పేజీలో...

# నీట్ పై కదులుతున్న డొంక..!

నీట్ పై కదులుతున్న డొంక..!
రూ.30 లక్ష?లకు ప్రశ్నాపత్రం కొనుగోలు..! గురుగ్రామ్ వైద్యుడి నుంచి పొందిన రాజస్తాన్ సోదరులు,
పరీక్ష?కు వారం ముందే ఈ వ్యవహారం,
సికార్ కేంద్రంగా దేశవ్యాప్తంగా లీక్,
దర్యాప్తులో వెలుగులోకి కీలక విషయాలు,
ఇప్పటికి ఐదుగురి అరెస్ట్,

4 పేజీలో...






## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



బూర్గంపాడు మండల ప్రతినిధి మే 14 (విజన్ ఆంధ్ర ) : భద్రాచలం విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు పాకలపాటి చంద్రశేఖర్ సారపాక గ్రామస్తులైన పోట్రు ఏసుబాబు నల్లజాల సత్యనారాయణ గోనే దారుగా

మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ నా రాజకీయ ప్రస్తావన పాకాల పాటి రామారావు ఇంటిదగ్గర మొదలైంది తెలిపారు పాకాల పాటి రామారావు గారు అప్పటి నుంచి ఇప్పటిదాకా నా వెన్నంటే ఉన్నారు అని తెలిపారు పాకలపాటి చంద్రశేఖర్ గత అనుభవాలను ఆయన రాజకీయ ప్రస్తావనం ఎలా మొదలైందో పాకలపాటి పెద్దబ్బాయి గారితో ఆయన అనుభవాలు మర్చిపోలేని నా రాజకీయ జీవితం పెద్దబ్బాయి గారు కూడా నాకు చాలాసార్లు వెన్ను తట్టి నడిపించారు అని ఆయన అన్నారు

## ఈదులపల్లి నల్ల చెరువులో నందిగామ యువకుడు మృతి

- బంధువుల పెళ్లి కోసమని వెళ్లి - నల్ల చెరువులో శివమై తేలాడు
- ఈతకు వెళ్లి ఉంటాడా..? లేదా చేపలు పట్టడానికి వెల్లడా...? అన్న కోణంలో పోలీసుల దర్యాప్తు.
- నందిగామ గ్రామంలో అలుముకున్న విషాదం,శోకసశీద్రంలో కుటుంబ సభ్యులు



6 పేజీలో...

## రైతులకు ఇబ్బందులు లేకుండా దాన్యం కొనుగోలు ను వేగవంతంగా చేపట్టాలి

--వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.

--వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

10 పేజీలో...



తాండూరు, మే 14 (విజన్ ఆంధ్ర) రైతులకు ఇబ్బందులు లేకుండా దాన్యం కొనుగోలను వేగవంతంగా చేపట్టాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ విభక్తి వారి గురువారం తాండూర్, యాలాల్ మండలాలలో లక్ష్మినారాయణ పూర్,అగ్గ నూర్, గోనూర్ గ్రామాలలో శ్రీ బాలాజీ రైస్ మిల్లు,వెంకట పద్మావతి రైస్ మిల్లలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## వీర భైరాన్‌పల్లిలో కిరాణా షాపు పేరిట

# అక్రమ మద్యం విక్రయాలు

**- ఎక్సైజ్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజల డిమాండ్**




అక్కన్నపేట మే 14 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా దూళిమిట్ట మండలం వీర భైరాన్‌పల్లి గ్రామంలో కిరాణా షాపు పేరిట అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు ఆరోపించారు. గ్రామంలోని ప్రధాన రహదారి, బస్టాండ్ సమీపంలో ఉన్న ఓ కిరాణా దుకాణంలో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు బెల్టు షాపు నిర్వహిస్తూ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు.

గ్రామానికి చెందిన జంగిటి మనోజ్, ప్రస్తుత వార్డు మెంబర్‌గా ఉన్న వ్యక్తి ఈ అక్రమ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడని గ్రామ ప్రజలు ఆరోపించారు. అదే ప్రదేశంలో మద్యం సేవించేందుకు సిట్టింగులు ఏర్పాటు చేయడంతో మహిళలు, చిన్నపిల్లలు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అంతేకాకుండా అక్కడ మాదకద్రవ్యాలు కూడా విక్రయిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని, యువతను మద్యం మరియు మత్తు పదార్థాల బారిన పడేలా చేస్తున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. దీంతో గ్రామ శాంతిభద్రతలకు భంగం కలుగుతోందని పేర్కొన్నారు.

గతంలో సంబంధిత వ్యక్తిపై మద్దూరు పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదై ఉన్నప్పటికీ, ఎన్నికల నామినేషన్ సమయంలో వాటి వివరాలు వెల్లడించకుండా తప్పుడు సమాచారం ఇచ్చి వార్డు మెంబర్‌గా ఎన్నికైనట్లు గ్రామ ప్రజలు ఆరోపించారు. మనీలాండరింగ్ కేసుల్లో కూడా అతని పేరు వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ వెంటనే విచారణ జరిపి అక్రమంగా నడుస్తున్న కిరాణా షాపును సీజ్ చేయాలని, లైసెన్స్ లేకుండా మద్యం విక్రయిస్తున్న వారిపై తెలంగాణ ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ బత్తుల చంద్రమౌళి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## స్వయం ఉపాదితో ఉన్నతస్థాయికి ఎదగాలి

**- ఎమ్మెల్సీ నాగరకుంటా నవీన్ కుమార్ రెడ్డి,**

**- చేగూర్ లో ఆర్ఎస్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్సీ,మాజీ ఎమ్మెల్యే**

**- హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,స్థానిక నేతలు**





నందిగామ : మే 14(విజన్ ఆంధ్ర న్యూస్) : యువత స్వయం ఉపాదితో ఉన్నతస్థాయికి ఎదగాలని ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగరకుంటా నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో గ్రామానికి చెందిన భగవాన్ దాస్ గురువారం ప్రారంభించిన ఆర్ఎస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగరకుంటా నవీన్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,స్థానిక నాయకుడు మాజీ పిఏసీఎస్ చైర్మన్ మామిళ్ల విఠల్ తోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాని భగవాన్ దాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారం దినదినాభివృద్ధి చెంది మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. ప్రజలకు రుచికరమైన ఆహారంతో పాటు ఉత్తమ సేవలు అందిస్తూ,స్థానికంగా ఆదర్శవంతమైన వ్యాపార సంస్థగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండోనిగూడా సర్పంచ్ జెట్ట కుమార్, స్థానిక నాయకులు,గుండాల శ్రీను,బండ శ్రీనివాస్, శేఖర్ గౌడ్,గోషి రవి, పబ్బే శేఖర్, జంగయ్య, వడ్ల శేఖర్,జగన్,రాజు,మల్లేష్, శ్రీకాంత్, సిద్దు రాజు, వెంకటేష్, మాజీ సర్పంచ్ అశోక్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, నాయకులు యాదయ్య,జనార్దన్,భూపాల్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల పశుపోషకుల అభివృద్ధికి మరింత కృషి చేయాలి



**- వెంకమ్మగూడా సర్పంచ్ గొల్లపల్లి అశోక్**

**- తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన గొల్లపల్లి అశోక్**

నందిగామ:మే 14(విజన్ ఆంధ్ర న్యూస్): తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల పశుపోషకుల అభివృద్ధికి మరింత కృషి చేయాలని వెంకమ్మగూడా సర్పంచ్ గొల్లపల్లి అశోక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సరిత తిరుపతయ్యను నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్ గురువారం ఘనంగా సన్మానించారు.మర్యాదపూర్వకంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గొల్లపల్లి అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గొర్రెలు,మేకల పెంపకం దారుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బుయ్యని వేణుగోపాల్ గౌడ్, చేవెళ్ల రాజయ్య,మొగిలిగిద్ద గణేష్ గౌడ్, స్థానిక నాయకులు,కుర్మ సంఘ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమ క్షత్రియుల్ని పట్టించుకోని ప్రభుత్వాలు - రాష్ట్ర నాయకులు

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) మే 14 : ఉమ్మడి తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శ్రీ సోమ / ఆర్యా క్షత్రియ (నకాష్) యుల్ని గత ప్రభుత్వలతో పాటు ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకో లేదని తెలంగాణ రాష్ట్ర శ్రీ సోమ / ఆర్యా క్షత్రియ (నకాష్) కుల అభివృద్ధి పోరాట సమితి కార్యనిర్వాహ అధ్యక్షులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు గురువారం రోజు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు.తెలం గాణ ప్రభుత్వం నూతనంగా భర్తీ చేసిన నామినేటెడ్ పోస్టుల్లో అనేక కులాల వృత్తుల
కార్పొరేషన్ చైర్మన్ లని నియమించిన శ్రీ సోమ / ఆర్యా క్షత్రియ (నకాష్) యుల కులానికి కార్పొరేషన్ చైర్మన్ పదవిని విస్మరించారని నర్సింగ్ రావు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రపంచం వ్యాప్తంగా పెరుగాశీచిన నిర్మల్ కొయ్య బొమ్మల పరిశ్రమ కార్మికులుగా పనీ చేస్తున్నమని ఇలా ఉండగా మా వారు దేశ స్వతశీత్రా నికి పూర్వం రాజరిక పాలనలో శిఫాయులుగా పనీ చేసారని గత ప్రభుత్వలైన కాంగ్రెస్, తెలుగు దేశం, తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వ పదవి కాలంలో రాష్ట్రంలో శ్రీ సోమ / ఆర్యా క్షత్రియ (నకాష్) స్థితి గతుల్లో పూర్వం ఎలా ఉండే వారో ఇప్పటికి మా కుల అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేసారు.

**సమస్య పట్టని బి. సి. కమిషన్**

ఉమ్మడి రాష్ట్రం శ్రీ సోమ / ఆర్యా క్షత్రియ (నకాష్) కుల సంఘము అధ్యక్షులు రాచర్ల కేశవరావు నెత్రు త్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎస్. సంతోష్ రెడ్డి ద్వారా బి. సి. మంత్రి క్యాప్టెన్ లక్ష్మికాంత్ గారికి, డి. ఓ. లేఖ నెం 427/(యం. టీ )తెది 10-01-2005, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి కి 11-01- 2005,22-01-2009,మరియు 27-02-2009,బి. సి. కమిషన్ దృష్టికి తేదీ 21-04- 2005, 30-04-2005,17-05-2006, మరియు రాష్ట్ర పర్యట నలో భాగంగా నిజామాబాదు జిల్లాకు తెలంగాణ బి.సి. కమిషన్ చైర్మన్ బుసాని వెంకటే శ్వర్ రావు 05-12-2024 వచ్చిన సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నెత్రుత్వంలో జరిగి న బి. సి. సదస్సు సమావేశంలో తెలంగాణ శ్రీ సోమ / ఆర్యా క్షత్రియు(నకాష్) కులం స్థితి గతుల గురించి పూర్తి సమా చారం ఇవ్వడం జరిగిన మా సమస్యలు " సమస్య గానే మిగిలి పోయాయాని నర్సింగ్ రావు ఆవేదన వ్యక్తం చేసారు.
మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నశీ
తెలంగాణ ప్రభుత్వం అధికారంలోని రాగానే తెలంగాణ లో నివసిస్తున్న శ్రీ సోమక్షత్రియ (నకాష్) కులం వారిని ఆదుకుంటారని భావించామని మా కుల అభివృద్ధికి ప్రభుత్వం ఏ చెర్యలు తీసుకోవడం లేదని నర్సింగ్ రావు ఆరోపించారు.



**ఎన్నికల సమయాల్లో మేం గుర్తుకు వస్తమా ?**

తెలంగాణ రాష్టంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో నేడు 265 కుటుంబా లు ఉన్నారని, బాల్కొండ, నిజామాబాదు, భేంగల్ ప్రాంతాల్లో కూడా శ్రీ సోమ / ఆర్యా క్షత్రియ (నకాష్) కులం వారున్నారని గుర్తు చేసారు.మా కుల సంఘాల నిర్మాణలకు నిదులు కావాలని బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునిల్ గారికి అనేక సార్లు విజ్ఞప్తులు చేసిన ఏ మాత్రం పనులు కాలేదని,అలాగే ముత్యాల సునిల్ బహుజన పార్టీ నుండి ఏం. ఎల్. ఏ గ పోటీలో ఉండగ మా కులం వారూ కలసి కట్టుగా ఎన్నికల్లో పనీ చేశామనే విషయాని సునిల్ కుమార్ మర్చి పోయారని నర్సింగ్ రావు ఆవేదన వ్యక్తం చేసారు. కానీ మా కుల సంఘల పరంగా పనులు కావాలంటే కాంగ్రెస్సా ప్రభుత్వం సతాయింపులు
ఏమిటని ? జిల్లా లోని శ్రీ సోమ క్షత్రియు (నకాష్) కులానికి చెందిన వారు ప్రశ్నిస్తున్నారని నర్సింగ్ రావు వివరించారు.

# అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) ప్రథమ మహాసభ తీర్మానాలు- పిలుపులు..

## రైతు సమస్యలపై జూన్ మొదటి వారంలో దేశవ్యాప్త ఆందోళనలు..

ఇల్లందు, మే 14(విజన్ ఆంధ్ర) : అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) ప్రథమ మహాసభలు తెలంగాణ రాష్ట్రం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో మే 11,12,13, తేదీలలో విజయవంతంగా జరిగాయని నూతన జాతీయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు విమల్ త్రివేది (ఢిల్లీ),కెచ్చల రంగారెడ్డి(తెలంగాణ) బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మూడు రోజులపాటు జరిగిన మహాసభలో కార్యక్రమం, నిభంధనావళి, కార్యకలాపాల నివేదిక మరియు ప్రస్తుత పరిస్థితులు, కర్తవ్యాలు అనే డాక్యుమెంట్ ను ఆమోదించుకొని భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకోవడం జరిగింది. అనంతరం ఈ క్రింది తీర్మానాలను సభ ఆమోదించింది.

రైతాంగం రుణాలను రద్దు చేయాలని, వడ్డీ లేని రుణాలను రైతులకు ఇవ్వాలని, సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన కనీస మద్దతు ధరలను నిర్ణయించాలని, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని చేయాలని మహాసభ తీర్మానించింది. అదేవిధంగా వచ్చే ఖరీఫ్ కు సంబంధించి రైతులకు ముందస్తు చర్యలు చేపట్టి కల్తీ లేని విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు తదితరాలు ఉచితంగా గాని సబ్సిడీ ద్వారా గాని అందించాలని మహాసభ డిమాండ్ చేసింది. ఆమేరకు జూన్ మొదటి వారంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో రైతు ఆందోళనలు చేపట్టాలని




సభ పిలుపునిచ్చింది. 2026-27 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు లోప బూయిష్టంగా ఉ న్నాయని, రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా లేవని, స్వామినాథన్ సూచనలకు అనుగుణంగా లేవని మహాసభ విమర్శించింది. రబీ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించి అకాల వర్షాలకు తడిసిన వరి మొక్కజొన్న పంటలను ప్రభుత్వమే కొనాలని, గిరిజనులు,గిరిజనేతర పేదలు సాగు చేస్తున్న పోడు భూముల అన్నింటికీ పట్టాలు ఇవ్వాలని,పట్టాలు లేవనే పేరుతో అటవీ అధికారులు చేస్తున్న దాడులు ఆపాలని సభ డిమాండ్ చేసింది.అనంతరం ఈ మహాసభలలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, ఏఐయుకేఎస్ జాతీయ నాయకులు అమర్లపూడి రాము, ఏఐయుకేఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యులు బుర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.ఏఐయుకేఎస్ ఆల్ ఇండియా కమిటీ ఎన్నిక..

మూడు రోజులుగా భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో జరిగిన అఖిల భారత ఐక్య రైతు సంఘం ( ఏఐయుకేఎస్)జాతీయ కార్యవర్గం నూతన అధ్యక్షుడు గా విమల్ త్రివేది,(న్యూఢిల్లీ) ప్రధాన కార్యదర్శి గా కెచ్చెల రంగారెడ్డి , (తెలంగాణ ) ఉపాధ్యక్షులుగా వి ప్రభాకర్ , తెలంగాణ పూజార్ , కర్ణాటక దేవరావు , మహారాష్ట్ర పరితోష్ దాస్ , పశ్చిమ బెంగాల్ సహాయ కార్య దర్శులు గా బి రాము , తెలంగాణ నిర్వాణప్ప, కర్ణాటక షిబ్ గిరి, పశ్చిమ బెంగాల్ కేకే గోగోయ్, అస్సాం కోశాధికారి గావిస్కే గౌస్, ఆంధ్రప్రదేశ్ ఎన్నికయ్యారు. నేషనల్ కమిటీ సభ్యులు గాసిహెచ్ రామ్ చందర్, మహబూ బ్ నగర్, నంది రామన్న నిర్మల్ జిల్లా, అమర్లపూడి రాము భద్రాద్రి కొత్తగూడెం, కొల్లేటి నాగేశ్వర రావు ఖమ్మం, చిట్టి బాబు కర్ణాటక, శేఖరయ్య గెజ్జగట్టు బెంగాల్ తో పాటు , అస్సాం, త్రిపుర, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల నుండి మొత్తం 23 మందితో జాతీయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక అయింది.

# గాంధీనగర్లో బడిబాట



భువనగిరి మే 14 ( విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక నాయకులతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో తాము ప్రైవేట్ పాఠశాలల కన్నా తమ పిల్లలకు విద్యాబోధన నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తుందని విద్యార్థు లకు స్కూల్ డ్రెస్సు,పుస్తకాలు,నోటు పుస్తకాలు,షూస్ మధ్యాహ్నం భోజనం కల్పిస్తున్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ జిల్లా నాయకులు డొప్ప వెంకటేష్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్వర్ణ గిరిలో స్వామివారికి నిత్య కళ్యాణం

భువనగిరి మే 14( విజన్ ఆంధ్ర): ప్రముఖ పుణ్యక్షేత్రం స్వర్ణ గిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత



పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశు లైనారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాద వచనములను స్వీకరించినారు.

# ప్రభుత్వ పాఠశాలాల బలోపేతానికి కృషి చేద్దాం

## సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్

ముధోల్: 14మే:విజన్ ఆంధ్ర. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేద్దామని ని అష్ట సర్పంచ్ రావుల లావణ్య – శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 4వ రోజు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు.అష్ట పభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు వంద ఉత్తీర్ణత, గురుకుల ప్రవేశ పరీక్షల్లో ర్యాంకులు పొందడం మన గ్రామానికి గర్వకారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఉ చితంగా దుస్తులు,పుస్తకాలు మధ్యాహ్న భోజనము వీటితోపాటు బ్యాగు, టై, బెల్టు షూస్ లను అందజేస్తారని తెలిపారు. అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలలోనే మన పిల్లల్ని చేర్పించి వారికి మంచి భవిష్యత్తును కల్పిద్దామని సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు, గ్రామస్తులను కోరారు. అదేవిధంగా పాఠశాలలో ఉత్తమ హాజరు శాతాన్ని నమోదు చేసిన ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలను మండల విద్యాధికారి రమణ రెడ్డి తో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజ్జూర్ సాయిరెడ్డి,బంగారు సురేష్, విట్టల్, వెంకట్, సిఆర్పీ రాములు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బ్రతుకు బండి లాగాలని తపించే ప్రైవేట్ కార్పొరేట్ టీచర్లపై అడ్మిషన్ టార్గెట్ వేధింపులు తక్షణమే ఆపాలి



**- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్‌కుమార్**

అక్కన్నపేట మే 14 విజన్ ఆంధ్ర : ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్‌కుమార్ మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బోధనకు బదులుగా అడ్మిషన్లు తీసుకురావాలనే ఒత్తిడికి గురిచేయడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని అన్నారు.

ఇటీవల వెలుగులోకి వచ్చిన సంఘటనల ప్రకారం, ప్రైవేట్ టీచర్లకు అడ్మిషన్ టార్గెట్లు విధించి, అవి పూర్తి చేయకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని, జీతాలు తగ్గిస్తామని యాజమాన్యాలు బెదిరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం. కానీ వారిపై ఇలాంటి వాణిజ్య ఒత్తిళ్లు తీసుకువచ్చి, బోధనేతర పనులపై దృష్టి మళ్లించడం విద్యా వ్యవస్థను దెబ్బతీస్తోందన్నారు. ఈ విధమైన ఒత్తిళ్లు ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించడమే కాకుండా, వారి వృత్తి గౌరవాన్ని కూడా దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. అడ్మిషన్ల కోసం టీచర్లను మార్కెటింగ్ ప్రతినిధులుగా ఉ పయోగించడం పూర్తిగా అనైతికమని, విద్యాసంస్థలు లాభాపేక్షతో కాకుండా విద్యా ప్రమాణాలను పెంపొందించే దిశగా పనిచేయాలని సూచించారు. ఉపాధ్యాయులపై ఇలాంటి ఒత్తిళ్లు కొనసాగితే విద్యా నాణ్యత మరింత దిగజారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఈ నేపథ్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు వెంటనే ఈ వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై తక్షణమే స్పందించి, ప్రైవేట్ టీచర్ల హక్కులను కాపాడే విధంగా కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అదేవిధంగా, ప్రైవేట్ ఉపాధ్యాయులపై అన్యాయమైన అడ్మిషన్ టార్గెట్లను విధిస్తున్న పాఠశాలలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని సూచించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉ పాధ్యాయులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పీఎఫ్ వంటి హామీలు కల్పించడంతో పాటు సముచిత పని పరిస్థితులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడి, వారికి అనుకూల వాతావరణం కల్పించినప్పుడే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని జనగాం రాజ్‌కుమార్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# భార్యను చంపింది వరద.. బతుకును చంపుతున్నది సర్కారు...?

**ఏడాది 8 నెలలుగా న్యాయం కోసం నరకయాతన..!**
**కలెక్టర్ స్పందించాలి.. బాధితుడికి న్యాయం చేయాలి..!**
**40% వైకల్యం సాకుతో పెన్షన్ నిరాకరణ...?**

చింతకాని మే14 విజన్ ఆంధ్ర... ఆకలితో అలమటిస్తున్న కుటుంబం ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల చేతగానితనం కలిసి ఒక వరద బాధిత కుటుంబాన్ని నడిరోడ్డున పడేశాయి. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండల కేంద్రంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గుర్రం నాగేశ్వరరావు (40) 2024 తుపాను వరదల్లో భార్య వసంతను కోల్పోయాడు.ఖమ్మం-దంసలాపురం ఫ్లైఓవర్ వద్ద జరిగిన ప్రమాదంలో నాగేశ్వరరావు కుడిచేయి పూర్తిగా పనిచేయకుండా పోయింది. హైదరాబాద్‌లో శస్త్రచికిత్స చేయించినా ఫలితం లేకపోయింది. ప్రమాదం జరిగి 1 సంవత్సరం 8 నెలలు గడుస్తున్నా శ్రీనిధి ఇన్సూరెన్స్ మంజూరు కాలేదు. వైకల్యం 40% మాత్రమే అని వైద్యులు ధృవీకరించడంతో వికలాంగుల పెన్షన్‌కు అనర్హుడిగా మిగిలిపోయాడు. ఒంటి చేత్తో ఇద్దరు పిల్లలను పోషించలేక, ఆదాయ మార్గం లేక దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. అర్హుడైన బాధితుడికి న్యాయం చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. వరదల్లో కుటుంబాన్ని, ప్రమాదంలో అవయవాన్ని కోల్పోయిన వ్యక్తిని నిబంధనల సాకుతో వీధిన పడేయడం అమానుషం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి శ్రీనిధి ఇన్సూరెన్స్, వికలాంగుల పెన్షన్ తక్షణమే మంజూరు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# శ్రీ రామచంద్రస్వామికి అత్యంత విధేయుడు హనుమంతుడు

**- శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలను దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.**

**- చేగూరు సర్పంచ్ మంకాల శ్రీశైలం.**

నందిగామ:మే 14(విజన్ ఆంధ్ర న్యూస్): శ్రీ రామచంద్రస్వామికి అత్యంత విధేయుడు హనుమంతుడని,బుధవారం అద్భుత ధైర్యశాలి హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని చేగూరు సర్పంచ్ మంకాల శ్రీశైలం కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామచంద్రునికి నమ్మిన బంటు అద్భుత ధైర్యశాలి ఎక్కడ రామనామం నిలుస్తుందో అక్కడ ఆంజనేయుడు ఉంటాడని,.మహా జ్ఞాన సంపన్నుడు,విశ్వాస పాత్రుడు, కార్యసాధకుడు,శ్రీరామచంద్రునికి అత్యంత విధేయుడు శ్రీరామబంటుగా పేరొందిన శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను చేగూరు గ్రామంలో దిగ్విజయం చేసిన గ్రామ ప్రజలకు, అతిథులుగా వచ్చిన మంత్రులకు,మాజీ మంత్రులకు ,ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా ని అదుపులోకి తీసుకున్న కల్లూరు పోలీసులు

కల్లూరు, మే 14 (విజన్ ఆంధ్ర ) నమ్మదగిన సమాచారం మేరకు పట్టణం లోని మధిర రోడ్డు నందు ఎస్సై డి హరిత వారి పోలీస్ సిబ్బందితో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వస్తుడగా రెండు వేరు వేరు ద్వి చక్ర వాహనాల పైన వచ్చిన ముగ్గురు యువకులు పోలీస్ తనిఖీ లను చూసి భయపడి బైక్ పైన పరారి అవడానికి ప్రయత్నించగా అప్రమత్తం అయన పోలీస్ వారు వాహన దారులను అదుపులో కి తీస్కొని విచారించి వారి యొక్క వెలి ముద్రలను యం.యస్.సి.డి డివైస్ యందు చెక్ చేయగా, వారిలో ఇద్దరి వేలి ముద్రలు డేటా బేస్ లో మ్యాచ్ అయినాయి. పోలీస్ డేటా బేస్ ప్రకారం ఇద్దరు గతములో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చారని నిర్ధారణ కి వచ్చిన పోలీస్ వారు వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం,ఓ.బులపాలెం గ్రామానికి చెందిన బోలుసు ఏసుబాబు(23).వేంసూర్ మండలం ఎర్రగుంటపాడు గ్రామానికి చెందిన చేవూరి ఆదినారాయణ (30).
ఎన్టీఆర్ జిల్లా,చాట్రాయి మండలం, కోటపాడు గ్రామానికి చెందిన తుమ్మల మురళి (25) గుర్తించారు.
వీరు రాత్రిపూట మోటార్ సైకిళ్ళ పై తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మండలాల లో తిరుగుతూ దేవాలయాలను రెక్కీ చేసి ఎవరూ లేని సమయంలో వెళ్లి ఆ దేవాలయములోని హుండీలను పగులగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకుపోవడం,అలాగే దారి వెంట ఉన్న కిరాణా షాపులను పగలగొట్టి అందులోని సరుకులను మరియు డబ్బులను దొంగలిస్తామని అంగీకరించడం తో గత ఆరు నెలలుగా వీరు మండలంలోని చెన్నూరు, చిన్న కోరుకొండి, పక్కన తల్లాడ మండలం లోని వెంకటగిరి మరియు మధిర మండలం లోని మల్లారం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విస్సనపేట ఆంజనేయస్వామి దేవాలయాలలో హుండీలను పగులగొట్టి అందులోని సొత్తు ను, అలాగే చెన్నూరు లోని ఒక కిరాణా షాపు లో దొంగతనం మరియు పెనుబల్లి లోని పోస్ట్ ఆఫీస్ యందు దొంగతనం చేసినారు. వారి వద్ద నుండి దొంగతనం చేయడానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్ళు మరియు గడ్డపారను స్వాధీనం చేసుకోవడం జరిగింది ఎస్సై డి హరిత తెలిపారు.దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై హరిత,హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, సత్యనారాయణ, నరసింహారావు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఏసీపీ వసుంధర యాదవ్ అభినందించినారు.

# కళాశాల పూర్వ వైభవానికి సి పి డీ సి పూర్వ విద్యార్థుల చేయూత

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సి పి డీ సి, అలుమ్ని సమావేశం..**

ఇల్లందు, మే 14 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు.
ఉన్నత విద్యాశాఖ సెక్రటరీ టు గవర్నమెంట్ డాక్టర్ యోగితా రాణా, ఐఏఎస్, కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ దేవసేన ఆదేశాల మేరకు విద్యా వారోత్సవాలలో నాలుగవ రోజు కార్యక్రమంగా సి పి డీ సి మరియు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య అధ్యక్షతన నిర్వహించబడింది.
ఈ సమావేశంలో కళాశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్, ఆధునిక విద్యా సౌకర్యాల విస్తరణ, అడ్మిషన్ల పెంపు, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.
నాణ్యమైన విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ నిర్మాణం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య
సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఉన్నత విద్యకు సాంకేతికత అనుసంధానం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరీర్ గైడెన్స్, ప్లేస్‌మెంట్ అవకాశాలు, క్రీడా సదుపాయాలు మరియు పరిశు



భ్రమైన విద్యా వాతావరణం అవసరమని పేర్కొన్నారు.
కళాశాల అభివృద్ధికి సి పి డీ సి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది పి. మాధవరావు
సి పి డీ సి (కాలేజ్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ కమిటీ) సెక్రటరీ పి. మాధవరావు మాట్లాడుతూ.. కళాశాలను రాబోయే తరాలకు ఆదర్శ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడానికి సి పి డీ సి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.కళాశాల అభివృద్ధి కోసం అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల ఉన్నత స్థాయికి చేరుకోవడానికిసి పి డి సి ఎల్లవేళలా సహకరిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి, వార్డు సభ్యులు అఖిల్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరరావు పి కృష్ణవేణి, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ యం వెంకటేశ్వరరావు,డాక్టర్ జి శేఖర్, టి రాజు, బి సరిత,టి సురేందర్, డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్, పి లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# !! ప్రజల మనిషిగా ఎండి ముస్తఫాకు పెరుగుతున్న ఆదరణ !!

**- ఆనాడు కేసీఆర్ అడుగుజాడల్లో ఉద్యమ రాజకీయాలకు అంకితమైన నాయకుడు.**

**- నేడు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమ నాయకుడు ముస్తఫా.**



నందిగామ:మే 14(విజన్ ఆంధ్ర న్యూస్): "ప్రజల కష్టాల్లో ముందుండే నాయకుడే నిజమైన నాయకుడు" అనే నానుడికి నిదర్శనంగా తెలంగాణ రక్షణ సేన తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకుడు, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి ముస్తఫా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర సమితిలో కేసీఆర్ అడుగుజాడల్లో కీలకంగా పనిచేసిన ఆయన, నేడు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.
గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ ఉద్యమాల్లో పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందిన ఎండి ముస్తఫా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాలకు చెందిన పేద ... కృషి చేస్తున్నారని ప్రజలు ... జిల్లా, రంగారెడ్డి జిల్లా, షాద్... ప్రజలతో మమేకమై సేవా ... సంపాదించుకున్నారు.బడుగు బలహీన వర్గాలు, ముస్లిం మైనార్టీ ప్రజల అభ్యున్నతికి కట్టుబడి అందరితో కలిసిమెలిసి ప్రజాసేవలో ముందుకు సాగుతున్నారని స్థానిక నాయకులు కొనియాడుతున్నారు. సామాన్య ప్రజలకు అండగా నిలుస్తూ యువతకు మార్గదర్శకంగా వ్యవహరిస్తున్న ఎండి ముస్తఫాకు రాబోయే రోజుల్లో మరింత మంచి గుర్తింపు, ఉన్నత పదవులు రావాలని షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై ఆగ్రహం

### మోడీ, ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మల దహనం

### రాజీనామా చేయాలని ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ డిమాండ్

బెల్లంపల్లి మే 14 విజన్ ఆంధ్ర : నీట్ పేపర్ లీకేజీ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ శ్రీ బెల్లంపల్లి పట్టణంలోని గాంధీచౌక్ వద్ద ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే వరుసగా పరీక్షా పత్రాల లీకులు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ఆదర్శ వర్ధన్ రాజు, యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. మోడీ పాలనలో వరుసగా పేపర్ లీకులు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని విమర్శించారు. గత పదేళ్లలో 89 పేపర్ లీకులు జరగడం, పలుమార్లు మళ్లీ పరీక్షలు నిర్వహించడం విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని,



ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం శివప్రసాద్, ఉపాధ్యక్షుడు చిలుముల సాయికుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయికుమార్, కాంపెల్లి పవన్, హాజీబాబా, ప్రణయ్, ఎటకారి రాజు, కోయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంత్రి సహకారంతో అభివృద్ధి చేసుకుందాం

### కళాశాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 14 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున కళాశాల ప్రణాళిక మరియు అభివృద్ధి కమిటీ (సిపిడిసి) యొక్క సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మునిసిపాలిటీ చైర్ పర్సన్ దండి లక్ష్మి, కళాశాల వ్యవస్థాపక సభ్యులైన మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి హాజరయ్యారు. కళాశాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాల గురించి చర్చించారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా కళాశాల స్థాయిలోనే సూక్ష్మ ప్రణాళికను రూపొందించడానికి కళాశాల సమస్యలు, కళాశాల సాధించిన ప్రగతిని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి కమిటీ సభ్యులకు వివరించారు. కళాశాల పలు స్వచ్ఛంద సంస్థలు మరియు విద్యా సంస్థలతో అవగాహన ఒప్పందాలు చేసుకొని విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. క్రీడారంగంలో పలు పతకాలు దండుగల వరుణ్ కుమార్




జాతీయస్థాయిలో బాక్సింగ్, కబడ్డీ పోటీలకు ఎంపికైనారన్నారు. కేడం లింగమూర్తి మాట్లాడుతూ కళాశాల మౌలిక సదుపాయాల కల్పనకు, కళాశాలకు రవాణా సౌకర్యాన్ని కలిగించేందుకు మంత్రి దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మేకల వీరన్న యాదవ్ ,శంకర్, శరత్, శంకర్ డాక్టర్ బి నైనా దేవి, అధ్యాపకులు ప్రజా ప్రతినిధులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈదులపల్లి నల్ల చెరువులో నందిగామ యువకుడు మృతి

**- బంధువుల పెళ్లి కోసమని వెళ్లి - నల్ల చెరువులో శవమై తేలాడు**

**- ఈతకు వెళ్ళి ఉంటాడా..? లేదా చేపలు పట్టడానికి వెళ్లడా...? అన్న కోణంలో పోలీసుల దర్యాప్తు.**

**- నందిగామ గ్రామంలో అలుముకున్న విషాదం,శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**

నందిగామ:మే 14(విజన్ ఆంధ్ర న్యూస్): బంధువుల పెళ్లికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి మోటార్ సైకిల్ పై వెళ్లిన విజయేందర్ (24) అనే యువకుడు చెరువులో శవమై కనిపించిన విషాదకర సంఘటన నందిగామ మండలం ఈదులపల్లి గ్రామ శివారులో ఉన్న నల్ల చెరువులో ఆలస్యంగా వెలుగు చూసింది.

సంఘటనపై నందిగామ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన నందిగామ గ్రామానికి చెందిన ఏఎస్ఐ తినేటి లక్ష్మయ్య కుమారుడు తినేటి విజయేందర్ బుధవారం మామిడిపల్లి గ్రామంలోని తమ బంధువుల వివాహానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి మోటార్ సైకిల్ పై వెళ్లినట్లు తెలిపారు.

మరునటి రోజు గురువారం ఉదయం చెరువులో శవమై అగుపించారు. చెరువుగట్టు పై మోటార్ సైకిల్,దుస్తులు,ఫోన్ అగుపించడంతో స్థానికుల పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. మోటార్ సైకిల్ నెంబర్ ఆధారంగా పరిశోధించిన పోలీసులు నందిగామ గ్రామానికి చెందిన మృతుడు తినేటి విజయేందర్ గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఈత కోసం వెళ్ళాడా..? లేదా చేపలు పట్టడానికి వెళ్లి మృతి చెంది ఉంటాడా..?అనే అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నమని ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. నందిగామ యువకుడు మృతి చెందారన్న సమాచారం తెలిసిన నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,వార్డు సభ్యులు శివగళ్ళ ప్రవీణ్ హుటాహుటిన సంఘటన స్థలాన్నికి చేరుకొని ఈదులపల్లి గ్రామ సర్పంచ్ సులోచన భర్త గణేష్ గౌడ్ తోకలిసి నల్లచెరువును సందర్శించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నందిగామ ఏఎస్ఐ గోపాల్ శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. ఈ విషాదకర సంఘటనలో అటు మామిడిపల్లి ఇటు నందిగామ గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.

# చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



కుల్కచర్ల, మే 14(విజన్ ఆంధ్ర): చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని హన్మనాయక్ తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవులా నాయక్ తెలిపారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా కుల్కచర్ల మండలం హన్మనాయక్ తండాలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే గ్రామ ప్రజలందరికీ సహకారం అవసరం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమమైన బోధన అందించడం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు వివరించారు. కంప్యూటర్ ఆధారిత బోధనను విద్యార్థులకు అందించేలా చూస్తున్నామన్నారు. అందుకే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోని చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో తండా ప్రజలు రవి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పందిళ్ళ ఐకెపి సెంటర్ వద్ద

# జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో

### నెల రోజులుగా ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతుల ఆవేదన

### ఎక్కడికక్కడ నిలిచిపోయిన వాహనాలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 14 : పందిల్ల ఐకెపి సెంటర్ వద్ద నెల రోజులుగా ఆరబోసిన ధాన్యం కొనుగోలు చేయడం లేదని గురువారం ఉదయం రైతులు పెద్ద ఎత్తున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిళ్ళ ఐకెపి సెంటర్ వద్ద రైతులు ఆందోళనకు పెద్దఎత్తున దిగారు. దీంతో సిద్దిపేట, హనుమకొండ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న ఆలస్యంపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ

ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నెల రోజుల క్రితమే ధాన్యం పోసినా ఇప్పటికీ కాంటాలు వేసి కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్యాడి క్లీనింగ్ మిషన్లకు విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయని రైతులు ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంతో రైతులను ఇబ్బందులకు గురిచేసి తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే



వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల రాస్తారోకోతో ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చించారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంచాయతీ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి



కుల్కచర్ల, మే 14(విజన్ ఆంధ్ర): గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని కుల్కచర్ల మండల ఎంపీవో శ్రీకాంత్ తెలిపారు. కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలో నర్సరీ, డంపింగ్ యార్డు, పారిశుద్ధ్య వ్యవస్థ, తాగునీటి సరఫరాను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డుల నిర్వహణ గురించి పంచాయతీ కార్యదర్శి సంతోష్ ను అడిగి తెలుసుకున్నారు. ఎంపీవో మాట్లాడుతూ... గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టినా వెంటనే రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని వివరించారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా ఉదయం, సాయంత్రం సమయాల్లో నీటిని పట్టించేలా చూడాలని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడం మానవత్వానికి నిదర్శనం

## విద్యా వారోత్సవాల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్



బెల్లంపల్లి, మే 14 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం విద్యా వారోత్సవాల నాలుగో రోజు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతు విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం పలువురు పూర్వ విద్యార్థులను సన్మానించారు. రక్తదానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడిన ప్రిన్సిపాల్, రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం ఎంతో మందికి ప్రాణాధారంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం కళాశాలలోని సైన్స్ ల్యాబ్‌లు, తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సూపరింటెండెంట్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలతోనే

## నాణ్యమైన విద్య సాధ్యం

### - ఎంఈఓ బచ్చలి సత్తయ్య



కుకునూరుపల్లి, మే 14,విజన్ ఆంధ్ర : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టిన విద్యా వారోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. కుకునూర్ పల్లి లో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ బృందం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట పేరుతో గ్రామంలో ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకై కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొంతం లావణ్య, స్థానిక సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, ఉపసర్పంచ్ దొంతి సత్తయ్య, మాజీ ఎంపీటీసీ ఇంద్ల కనకయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### జూనియర్ కళాశాలలో

## ఉచిత వైద్య శిబిరం



మల్హర్, మే 14 విజన్ ఆంధ్ర: తెలంగాణ ప్రభుత్వ విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అంతకుముందు కళాశాలలో జరిగిన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో విద్యార్థుల భవిష్యత్తు, కళాశాల అభివృద్ధిపై అధ్యాపకులు, తల్లిదండ్రులు చర్చించారు. ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారులు, కళాశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి



కుల్కచర్ల, మే 14 (విజన్ ఆంధ్ర): రైతులు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని దీప్లానాయక్ తండా సర్పంచి అంజలి సూచించారు. కుల్కచర్ల మండలం దీప్లానాయక్ తండాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. సర్పంచి మాట్లాడుతూ.... తండాలో ఉపాధి హామీ గుర్తింపు కార్డు కలిగి ఉన్న అందరికీ పనిని కల్పించేలా చూస్తున్నామన్నారు. నేల చదును, పొలం గట్ల ఏర్పాటు, పూడిక తీత, సేద్యపు కుంటల తవ్వకం, మేకల షెడ్ల నిర్మాణం వంటి అనేక రకాల రైతులకు ఉపయోగపడే పనులు ఉన్నాయన్నారు. తండాలో ప్రస్తుతం ఉపాధి హామీ పనులు జోరుగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఉపాధి పని చేస్తున్న కూలీలందరూ ఎండల తీవ్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట ర్యాలీతో విద్యా ప్రాధాన్యంపై అవగాహన

నంగునూరు, మే 14 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు, విద్యాశాఖ సూచనల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం నర్మెట్ట గ్రామంలో బడిబాట ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టారు.ర్యాలీలో గ్రామ సర్పంచ్ శనిగరం స్వాతి బాబు ముఖ్యఅతిథిగా పాల్గొనగా, వార్డ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ విద్య ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అనంతరం పాఠశాల ఆవరణలో పేరెంట్-టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు ఏ. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మాట్లాడిన గ్రామ సర్పంచ్ శనిగరం స్వాతి బాబు మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నందున పరిసర గ్రామాల విద్యార్థులు కూడా అధిక సంఖ్యలో ప్రవేశించి మంచి విద్యను అభ్యసించాలని కోరారు.



ఈ ఏడాది 10వ తరగతిలో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని బొమ్మిడి అమూల్య 587 మార్కులతో జిల్లా అగ్రస్థానం సాధించడం గర్వకారణమని అన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. గ్రామ ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్యను అభ్యసించి విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం పాఠశాలలో ఉన్న 260 మంది విద్యార్థుల సంఖ్యను 280కు పెంచేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణపతి, ప్రభాకర్ రెడ్డి, కనకయ్య, గఫూర్, రఫిక్, మంగమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ కుమార్, సీఆర్పీ రేణుక, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## 15వ వార్డులో జనగణన సర్వే పర్యవేక్షించిన కౌన్సిలర్ చింతల వసంత

బెల్లంపల్లి మే 14 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 15వ వార్డులో కొనసాగుతున్న జనగణన ఇంటింటి సర్వే ప్రక్రియను కౌన్సిలర్ చింతల వసంత పర్యవేక్షించారు. వార్డులోని టేకులబస్తి ప్రాంతంలో సర్వే సిబ్బంది నిర్వహిస్తున్న వివరాల సేకరణ పనులను పరిశీలించారు.

సిబ్బంది ప్రతి కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలు, విద్య, ఉపాధి, నివాస పరిస్థితులు తదితర సమాచారాన్ని నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.

ప్రజలు కూడా సరైన సమాచారం అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని ఆమె కోరారు.

సర్వే ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన జనాభా వివరాలు అందుబాటులోకి వచ్చి భవిష్యత్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఉపయోగపడుతాయని కౌన్సిలర్ చింతల వసంత తెలిపారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం: ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మే 14 (విజన్ ఆంధ్ర): అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో ఎల్లకొండ లక్ష్మీకిష్టయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ గృహ వసతి కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారుల సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి కుటుంబం సంతోషకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు, నాయకులు మద్దెల జంగయ్య, మద్దెల చింటు, వడ్ల శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో మృతిచెందిన రైతు కుటుంబానికి బాసటగా సోమా భీం రెడ్డి

నిర్మల్ మే 14. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచంద మండలంలోని కనకాపూర్ గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదంలో మృతి చెందిన రైతు మంద గంగన్న కుటుంబానికి నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీం రెడ్డి గారు గురువారం పరామర్శించి ?10 వేల రూ.ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, మండల నాయకులు కొండ్ర నరేష్ రెడ్డి, కనకాపూర్ సర్పంచ్ సంగం వెంకటలక్ష్మి రాజు, వద్యాల్ సర్పంచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి:

### కౌన్సిలర్లు సువర్ణచందు, దూత మల్లేష్

చేవెళ్ల, మే 14 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు సేవలందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్లు సువర్ణచందు, దూత మల్లేష్ కోరారు. ఊరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యా వారోత్సవాలు, బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. 551 మార్కులతో కరికె నవ్యశ్రీ ప్రథమ స్థానం, 538 మార్కులతో అరుబా ద్వితీయ స్థానం, 532 మార్కులతో సమీరా తహసిన్ తృతీయ స్థానం, 513 మార్కులతో శ్రీతేజ నాలుగో స్థానం, 504 మార్కులతో సంజన ఐదో స్థానం సాధించారు. 400కు పైగా మార్కులు పొందిన మరో 16 మంది విద్యార్థులను శాలువాలు, మొమెంటోలతో అభినందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కర్నె శివప్రసాద్ రూ.17 వేల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ



పాఠశాలల్లో ఒత్తిడి లేకుండా గుణాత్మక విద్య అందుతోందన్నారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలియజేస్తూ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జహంగీర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. యాదగిరి, ఉపాధ్యాయులు కృష్ణ, ప్రకాష్ రెడ్డి, మహమ్మద్ అక్బర్, రాఘవేందర్, నర్మదా, ప్రసన్న లక్ష్మి, వల్లి కుమారి, ప్రవీణ్, వెంకటేష్, శేఖర్, సునీత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ బాలమణి, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**- బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ**

**- మండలంలో రూ.4.92 లక్షల చెక్కులు పంపిణీ**

దౌల్తాబాద్,మే 14 (విజన్ ఆంధ్ర): ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.4.92 లక్షల రూపాయల విలువైన చెక్కులను గురువారం బాధిత కుటుంబాలకు ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు లబ్ధిదారులకు ఈ చెక్కులు అందజేయడం జరిగిందని, ప్రజలకు అవసరమైన సహాయం



అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు కొంత ఊరటనిస్తోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, పాక్స్ డైరెక్టర్ బుడ్డ రమేష్, రైతన్న, గణేష్ పంచమి, మల్లారెడ్డి, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, బాలశేఖర్ రెడ్డి, ఎర్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

### సర్పంచ్ బండి స్వామి

మల్హర్, మే14 విజన్ ఆంధ్ర: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అత్యాధునిక వసతులు ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన విద్యా వారోత్సవాల్లో భాగంగా తాడిచెర్ల ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం గీత ఆధ్వర్యంలో 'బడిబాట', తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పాఠశాలలో స్మార్ట్ క్లాస్, స్మార్ట్ లైబ్రరీ, స్టెమ్ ల్యాబ్, తాగునీరు, ఫర్నిచర్ వంటి వసతులతో పాటు ప్రభుత్వ ఉచిత పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గాజులపల్లి బీసీ కాలనీలో కొత్త మోటార్ ఏర్పాటు

దౌల్తాబాద్, మే 14 (విజన్ ఆంధ్ర): మండలంలోని గాజులపల్లి గ్రామ బీసీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కొత్త మోటార్ బిగించారు. ఇటీవల పాత మోటార్ దెబ్బతినడంతో కాలనీవాసులు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ప్రజల సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ పంజ స్వామి తక్షణ చర్యలు తీసుకుని కొత్త మోటార్ ఏర్పాటు చేయించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పంజ స్వామి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా చేయని రోజున మోటార్ల్యాం తో నీటిని ఎక్కించి, యథావిధిగా ప్రతి ఇంటికి నీటి సరఫరా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరితగతిన సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన శ్రీకాంత్‌కు గ్రామస్థుల ఘన సన్మానం



దౌల్తాబాద్,మే 14 (విజన్ ఆంధ్ర):మండలంలోని చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన బండ్ల శంకరయ్య పద్మ దంపతుల కుమారుడు బండ్ల శ్రీకాంత్ నర్సింగ్ ఆఫీసర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల గ్రామంలో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కలిసి శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి కనబరిచిన శ్రీకాంత్ కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు ఆయన తల్లిదండ్రులను కూడా గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా దుబాశి భాస్కర్ మాట్లాడుతూ గ్రామ యువత లక్ష్యసాధన కోసం కృషి చేస్తే తప్పకుండా విజయాలు సాధించవచ్చని అన్నారు. గ్రామానికి చెందిన యువకుడు ప్రభుత్వ ఉద్యోగం పొందడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. శ్రీకాంత్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## గ్రామ దేవతలను దర్శించుకున్న తూంకుంట ఆంక్ష రెడ్డి..



కుకునూరుపల్లి, మే 14,విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకల్లో సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి పాల్గొన్నారు. వేడుకల్లో గురువారం భాగంగా గ్రామ దేవతలను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ స్నేహ పూర్వక వాతావరణంలో మెలగాలని, సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమ నిర్వాహకులు ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇండ్ల కనకయ్య, ఉపసర్పంచ్ దొంతి సత్తయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, ఉపాధ్యక్షులు ఈగ తిరుపతి, కొంతం రవీందర్, నాగులపల్లి ప్రభాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ నామాల కిష్టయ్య గిరిజన ఆశ్రమ పాఠశాల సందర్శన



చౌటకూర్, మే 14 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండల పరిధిలోని బొమ్మరెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను స్థానిక తహసీల్దార్ నామాల కిష్టయ్య సందర్శించారు.

ఈ సందర్శన సందర్భంగా, పాఠశాలలోని మౌలిక సదుపాయాలను పరిశీలించిన తహసీల్దార్, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ భవానితో మాట్లాడుతూ, తాగునీరు, మరుగుదొడ్లు, భవనాల పరిస్థితి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రిన్సిపల్ భవాని తెలిపిన వివరాల ప్రకారం, మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు ఇప్పటికే మంజూరయ్యాయి. అయితే, కాంట్రాక్టర్ పనులు ప్రారంభించడం లేదు. దీనిపై తహసీల్దార్ స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తహసీల్దార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బొమ్మరెడ్డిగూడెం సర్పంచ్ జైపాల్ నాయక్, వార్డు మెంబర్లు, గ్రామసూలు ఉపస్థితులు చేయబడ్డారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శ్రీకారం



మల్హర్, మే14 విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని కిషన్‌రావుపల్లి గ్రామంలో నూతన అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి గురువారం ఉదయం సర్పంచ్ బండారి నరసింహం ఘనంగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని చిన్నారులు, గర్భిణీలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ భవనం ఎంతో దోహదపడుతుందని, నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలహల్ రావు, జిల్లా యూత్ నాయకులు మండల రాహుల్, ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, వార్డు సభ్యులు తాటికొండ కేశవ చారీ, రేగటి దేవరాజు, పోలం రమ పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గొడుగుపల్లి అభివృద్ధే లక్ష్యం

### - సర్పంచ్ మద్దెల వనజ స్వామి



దౌల్తాబాద్, మే 14(విజన్ ఆంధ్ర): గ్రామాభివృద్ధే తమ ప్రధాన ధ్యేయమని గొడుగుపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ మద్దెల వనజ స్వామి తెలిపారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలోని బీసీ డబుల్ బెడ్ రూం కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మద్దెల వనజ స్వామి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. కాలనీల్లో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను పారదర్శకంగా వినియోగించి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వాడకు అభివృద్ధి ఫలాలు అందేలా పాలకవర్గం కృషి చేస్తోందన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంతో కాలనీవాసులకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ నల్ల ఆంజనేయులు,వార్డు సభ్యులు కర్రె మహేశ్,మద్దెల భాగ్యలక్ష్మి, మల్లేశ్, దుర్గని నర్సింలు,దుద్దెడ లక్ష్మి, సట్టా లింగం,నల్ల నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బాలశేఖర్ రెడ్డి, నల్ల కుమార్,దుర్గాని జీవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ స్పాట్‌గా మారిన టేకులపల్లి రహదారి.. సర్పంచ్ కీలక నిర్ణయం..

### - ప్రజల ప్రాణాలే ముఖ్యం.. రోడ్డుపై లారీలు నిలిపితే జరిమానా..

### - వరుస ప్రమాదాలతో అప్రమత్తం.. భారీ వాహనాల నిలుపుదలపై నిషేధం..



టేకులపల్లి మే 14 (విజన్ ఆంధ్ర). టేకులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సర్పంచ్ బోడ బాలు నాయక్ కఠిన నిర్ణయం తీసుకున్నారు. టేకులపల్లి భారత్ పెట్రోల్ బంక్ నుంచి గోలియతండ హెచ్‌పి పెట్రోల్ బంక్ (సేవాలాల్ గుడి) వరకు ఉన్న ప్రధాన రహదారికి ఇరువైపులా భారీ వాహనాలను నిలుపుదల చేయడంపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు ఆయన అధికారిక ప్రకటనలో తెలిపారు.గత 20 రోజుల్లో ఈ మార్గంలో సుమారు 10కు పైగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ప్రమాదాల్లో రెండు బర్రెలు మృతి చెందగా, ఇదే రహదారిపై జరిగిన మరో విషాద ఘటనలో హోల్‌సేల్ వ్యాపారి రాయల రాజేష్ గారు ప్రాణాలు కోల్పోవడం పట్ల సర్పంచ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రోడ్డు పక్కన భారీ లారీలు, ట్రక్కులు నిలిపివేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని తెలిపారు.ఇకపై నిబంధనలు ఉల్లంఘించి రహదారికి ఇరువైపులా భారీ వాహనాలు నిలిపితే సంబంధిత యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హెచ్చరించారు.ఈ సమస్యపై మండల కేంద్రంలోని ఎంపీడీవో, ఎమ్మార్వో మరియు పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా డ్రైవర్లు, వాహనదారులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.నిరంతరం ప్రమాదాలు జరుగుతున్న ఈ బ్లాక్ స్పాట్ వద్ద సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పార్కింగ్ నిషేధ సూచనలు ఏర్పాటు చేయాలని టేకులపల్లి మండల ప్రజలు మరియు సర్పంచ్ బోడ బాలు నాయక్ డిమాండ్ చేస్తున్నారు.

## మందమర్రి ఏరియా హెచ్ఎంఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా సిద్దంశెట్టి సాజన్



బెల్లంపల్లి, మే 14 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తికి చెందిన యువ నాయకుడు సిద్దంశెట్టి సాజన్‌ను మందమర్రి ఏరియా హెచ్ఎంఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఉత్తర్వులు జారీ చేశారు. హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు యూనియన్ వర్గాలు వెల్లడించాయి.

సింగరేణి కార్మిక సమస్యలపై చురుకుగా స్పందిస్తూ, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న సాజన్ సేవలను గుర్తించి పార్టీ, యూనియన్ నాయకత్వం ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా సిద్దంశెట్టి సాజన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కల్వకుంట్ల కవిత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మరింత సమర్థవంతంగా పనిచేస్తానని, హెచ్ఎంఎస్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన పేదోడి సొంతింటి కల

**- ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- హాజరైన జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

షాబాద్, మే14(విజన్ ఆంధ్ర) షాబాద్ మండలంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోతుగల్ గ్రామంలో చంద్రకళ పాండు, మల్లారెడ్డిగూడ గ్రామంలో దొడ్డికాడి నవనీత కుమార్, చందనవెల్లి గ్రామంలో ప్రేమలత యాదయ్య నూతనంగా నిర్మించిన ఇళ్లను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదింటి ప్రజలు కలలు సాధ్యం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు కుమార్, ప్రభాకర్ రెడ్డి, పామేన నర్సింలు, సబిత గోవర్ధన్ రెడ్డి, సవిత సుభాష్ చంద్ర, నవనీత స్వామి, శాంతమ్మ యాదయ్య, స్వరూప మహేందర్ గౌడ్ , రాజేందర్ రెడ్డి నాయకులు రవీందర్ నాయక్, మల్లారెడ్డి, చెన్నారెడ్డి, సుభాష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జంగయ్య, శేఖర్, ఆంజనేయులు, ఖాజా మీయా, మాధవ రెడ్డి, కిషోర్, రఫిక్, గౌరీశ్వర్, శశి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో విద్యా వారోత్సవాలు

**- జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్ కళాశాల గ్రంథాలయ అభివృద్ధి**



చౌటకూర్ మే 14 (విజన్ ఆంధ్ర) తెలంగాణ ప్రభుత్వం 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో జర్నల్ అండ్ మాస్ కమ్యూనికేషన్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) సుల్తాన్‌పూర్ కళాశాలలో గ్రంథాలయ అభివృద్ధి కార్యక్రమం జరిగింది.

బుధవారం జరిగిన ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. విశ్వనాథ్ రాజు, వైస్ ప్రిన్సిపల్ డా. వై. రాఘవేందర్ రావు గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాల విభాగాలను పరిశీలించారు. విద్యార్థులకు ఆధునిక విద్యా వనరులు అందేలా కొత్త పుస్తకాల సమీకరణ, డిజిటల్ లైబ్రరీ విస్తరణ, ఈ–లెర్నింగ్ సదుపాయాల మెరుగుదలపై సూచనలు చేశారు. ప్రిన్సిపల్ డా. ఎస్. విశ్వనాథ్ రాజు మాట్లాడుతూ, "విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి గ్రంథాలయాలు కీలకం. సంప్రదాయ పుస్తకాలతో పాటు డిజిటల్ లైబ్రరీ సేవలను మరింత విస్తరిస్తాము. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వాడుకొని పరిశోధనాత్మక దృక్పథం పెంచుకోవాలి" అని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా. వై. రాఘవేందర్ రావు మాట్లాడుతూ, "ఆధునిక విద్యా అవసరాలకు అనుగుణంగా డిజిటల్ లైబ్రరీలను బలోపేతం చేస్తే విద్యార్థులకు ప్రపంచ స్థాయి అధ్యయన వనరులు అందుబాటులోకి వస్తాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రయివేటు పాఠశాలలు వద్దు - ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

**- వెంకమ్మగూడా సర్పంచ్ గొల్లపల్లి అశోక్.**

**- వెంకమ్మగూడాలో విద్యా వారోత్సవాల్లో భాగంగా బడి బాట కార్యక్రమం**




నందిగామ:మే 14(విజన్ ఆంధ్ర న్యూస్): మన పిల్లల చదువులకు ప్రయివేటు పాఠశాలలు వద్దని – ప్రభుత్వ పాఠశాలలే ముద్దని,ప్రభుత్వం అన్ని వసతులతో ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని వెంకమ్మగూడా సర్పంచ్ గొల్లపల్లి అశోక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా వారోత్సవాల్లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడి బాట కార్యక్రమంలో భాగంగా నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించిన బడి బాట కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ గొల్లపల్లి అశోక్ హాజరై గ్రామంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల చేత ర్యాలీ మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,మరియు గ్రామ పెద్దలు విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కలకోటలో ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి వ్యక్తి మృతి

బోనకల్, మే 14 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలో కలకోట గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గురువారం ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడిపోవడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్థులు అతడిని బయటకు తీసే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగాపడిపోవడంతో మృతుడు ఆళ్లపాడు గ్రామానికి చెందిన ముంగి వెంకట్రావు o% పుల్లయ్య గా గుర్తించిన స్థానికులు. తెలియజేశారు

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ను వేగవంతంగా చేపట్టాలి

**--వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.**

**--వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**

తాండూరు, మే 14 (విజన్ ఆంధ్ర) రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలను వేగవంతంగా చేపట్టాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ విభక్తి వారి గురువారం తాండూర్, యాలాల్ మండలాలలో లక్ష్మినారాయణ పూర్,అగ్గ నూర్, గోనూర్ గ్రామాలలో శ్రీ బాలాజీ రైస్ మిల్లు,వెంకట పద్మావతి రైస్ మిల్లులో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు.

ఈ సందర్భంగా లారిలో లోడింగ్ చేస్తున్న ప్రక్రియ ను దగ్గరుండి పరిశీలించారు. తాండూర్ మండలం లో నిర్వహిస్తున్న మొక్కజొన్న సేకరణ కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. సందర్శన సమయంలో లారీలోడింగ్ పనులను దగ్గరుండి పరిశీలించారు. మిగిలి ఉన్న మొక్కజొన్నను వెంటనే సేకరించేలా తగిన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేయాలని, అలాగే సేకరించిన ధాన్యాన్ని కేటాయించిన గోదాములకు తరలించేందుకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారికి కలెక్టర్ ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ పర్యటనలో డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ ,డి ఎస్ ఓ సుదర్శన్, తహసీల్దార్ లు తారాసింగ్,వెంకట స్వామి రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కక్కిరాల రమేష్

దమ్మపేట, మే 14 విజన్ ఆంధ్ర :- దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కక్కిరాల రమేష్ ను నియమిస్తున్నట్లు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ప్రకటించారు. ఈ నియామకంపై నూతన అధ్యక్షుడు కక్కిరాల రమేష్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న మరియు సహకరించిన ప్రతీ ఒక్క మండల సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కక్కిరాల రమేష్ నియామకం పట్ల దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

## రూ. 13 లక్షల 50 వెలతో నిర్మించిన నూతన తరగతి గదులను ప్రారంభించిన- --- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చొడ,;మే 14, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో రూ. 13 లక్షలతో 50 వేలతో నిర్మించిన నూతన తరగతి గదుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారులి



## జూన్ 12 నాటికి మహాత్మాగాంధీ జ్యోతీరావు పూలే గురుకుల విద్యాలయాన్ని సిద్ధం చేయాలి.

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప,మే14 :( విజన్ ఆంధ్ర) జిల్లాలో అధునాతన వసతులతో నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో. రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ జ్యోతీరావు పూలే గురుకుల విద్యాలయాన్ని జూన్ 12 నాటికి సిద్ధం చేసి నిర్వహణలోకి రానుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో తొండూరు మండలంలోని మల్లెల గ్రామంలో నూతనంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ జ్యోతీరావు పూలే గురుకుల విద్యాలయంలో పెండింగ్ పనులు, వసతులు సంబందిత అంశాలపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న మహాత్మాగాంధీ జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాల, జూ.కళాశాల వెనుకబడిన తరగతులు, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనుఅందించనుందన్నారుప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న విద్యాలయాన్ని ఈ విద్యా సంవత్సరం ప్రారంభం (జూన్ 12) నాటికి నూతన భవనంలో సదుపాయాలు సిద్ధం చేసి తరగతులను ప్రారంభించాలనిఆదేశించారు.

నిర్దిష్ట సమయంలోగా కాంట్రాక్ట్ ఏజెన్సీలు నిర్లక్ష్యం వహించి పనులు



పూర్తి చేయకపోతే.. కాంట్రాక్టు రద్దు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటే.కాంట్రాక్టర్లు పనుల తత్సరంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం తరగతుల ప్రారంభం నాటికి అన్ని పెండింగ్ పనులు పూర్తి చేసి. కొత్త భవనంలో హాస్టల్, తరగతులు ప్రారంభించాలని ఆదేశించారు.అలాగే.. ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, కంప్యూటర్స్ తదితర వస్తువులను నిర్ణీత గడువులోగా సిద్ధం చేయాలని సంబందిత అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ జి.చంద్రశేఖర్, ఈఈ మాధవి, డిఈ జగదీశ్వర్ రెడ్డి, బిసి రెసిడెన్షియల్ విద్యాసంస్థలు కోఆర్డినేటర్ రామ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ హరిత, కాంట్రాక్టు ఏజెన్సీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ - ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో టిటిసి ఉచిత శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

### ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 14, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన టిటిసి ఉచిత ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో అఖిలభారత విద్యార్థి పరిషత్ ముందుంటుంది అని అన్నారు . జాతీయవాద సిద్ధాంతంతో దేశభక్తి క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడంలో విద్యార్థి పరిషత్ కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అధ్యాపకులందరికీ సన్మానం హర్షవర్ధన్ ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నిఖిల్ ఆదిలాబాద్ జిల్లా ప్రముఖ్ రవికుమార్ , బార్ సోసియేషన్ అధ్యక్షులు నగేష్ , మండల విద్యాశాఖ అధికారి సోమయ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస, తదితరులు పాల్గొన్నారు

# నీట్ పై కదులుతున్న డొంక..!

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 14, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్ యూజీ-2026 ప్రశ్నాపత్రం లీక్ కేసులో దర్యాప్తు ముమ్మరమవుతోంది. రాజస్తాన్‌లోని జామ్‌వా రామ్‌గఢ్‌కు చెందిన మంగీలాల్, దినేష్ బివాల్ అనే ఇద్దరు సోదరులు పరీక్షకు వారం ముందే హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన ఓ డాక్టర్ నుంచి రూ.30 లక్షలకు ప్రశ్నాపత్రాన్ని కొనుగోలు చేసినట్టు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. అనంతరం ఆ ప్రశ్నాపత్రాన్ని వారు పలువురు అభ్యర్థులకు విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి.

ప్రశ్నాపత్రాన్ని తన కుమారుడినకి అందించిన నిందితుడు

దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం.. రాజస్తాన్‌కు చెందిన ఇద్దరు సోదరుల్లో ఒకరు గురుగ్రామ్ వైద్యుడి నుంచి కొనుగోలు చేసిన ఆ ప్రశ్నాపత్రాన్ని నీట్‌కు సిద్ధమవుతున్న తమ కుమారుడికి అందించారు. ఆ తర్వాత వారు ఏప్రిల్ 29న సికార్‌లో పలువురికి విక్రయించినట్టు సమాచారం. దీంతో రాజస్తాన్‌లోని సికార్ ఈ ఏడాది పేపర్ లీక్ వ్యవహారానికి కేంద్రబిందువుగా మారింది. జామ్‌వా రామ్‌గఢ్ నుంచి ప్రశ్నాపత్రం ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ ఏజెంట్ రాకేశ్ కుమార్ మండావారియాకు చేరగా, ఆయన దానిని మరొకరికి విక్రయించాడు. కోచింగ్ సెంటర్ల పరిసరాల్లో కార్యకలాపాలు నిర్వహించే రాకేశ్,ఆ పేపర్‌ను రూ.30 వేలకు కేరళలో ఎంబీబీఎస్ చదువుతున్న సికార్‌కు చెందిన ఓ విద్యార్థికి అమ్మినట్టు ఆరోపణలు ఉన్నాయి.

ఓ హాస్టల్ ఓనర్‌కు చేరిన ప్రశ్నాపత్రం

అటు తర్వాత పరీక్షకు ఒక రోజు ముందు సదరు విద్యార్థి సికార్‌లో పీజీ హాస్టల్ నడుపుతున్న తన తండ్రికి వాట్సాప్ ద్వారా ప్రశ్నాపత్రం పంపాడు. సికార్‌లోని ఒక స్నేహితుడి నుంచి తనకు ఈ ప్రశ్నాపత్రం అందిందనీ, హాస్టల్‌లో ఉన్న బాలికల (విద్యార్థినులు)కు దీనిని ఇవ్వాలని ఆ విద్యార్థి తన తండ్రికి చెప్పాడు. రేపు జరిగే పరీక్ష?లో ఇవే ప్రశ్నలు వస్తాయని కూడా చెప్పినట్టు దర్యాప్తులో తేలింది. అనంతరం ఆ ప్రశ్నాపత్రం హాస్టల్‌లో ఉన్న పలువురికి చేరినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా ఈ కేసులో గురుగ్రామ్ డాక్టర్ కీలక పాత్రధారిగా ఉన్నాడు. ఈ ప్రశ్నాపత్రం మొదట మహారాష్ట్రలోని నాసిక్ ప్రింటింగ్ ప్రెస్ నుంచి చైన్ నెట్‌వర్క్ ద్వారా గురుగ్రామ్ వైద్యుడి వద్దకు చేరిందని, అక్కడి నుంచి రాజస్తాన్ సోదరులు ఇద్దరు కొనుగోలు చేసి, ఇతరులకు విక్రయించినట్టు రాజస్తాన్ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఓజీ) అనుమానిస్తోంది. అయితే గురుగ్రామ్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షుడు డా.రాజేశ్ కతారియా మాట్లాడుతూ,ఈ వ్యవహారంపై గురుగ్రామ్ వైద్యుడి గురించి తమను ఇప్పటివరకు ఎలాంటి దర్యాప్తు సంస్థ కూడా సంప్రదించలేదని తెలిపారు.

ప్రశ్నాపత్రం లీకేజీపై నెలరోజుల ముందే సమాచారం

దర్యాప్తులో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. అరెస్టయిన సోదరులకు నెల రోజుల ముందే పేపర్ లీక్ అవుతుందని సమాచారం ఉన్నట్టు అధికారులు గుర్తించారు. వీరిలో దినేశ్‌కు ఒక రాజకీయ పార్టీతో సంబంధం ఉన్నట్టు కూడా సమాచారం. వీరి కుటుంబానికి చెందిన నలుగురు విద్యార్థులు నీట్‌లో అర్హత సాధించినట్టు కూడా దర్యాప్తు వర్గాలు చెప్తుండటం గమనార్హం.

సికార్‌లో వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపులతో ప్రశ్నాపత్రం షేరింగ్

ఇక ఈ ప్రశ్నాపత్రం లీకైన సికార్‌లో విద్యార్థులు, కోచింగ్ నిర్వాహకులు కలిసి వాట్సాప్, టెలిగ్రాఖమ్ గ్రూపు ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా ప్రశ్నాపత్రాన్ని పంచుకున్నట్టు తెలుస్తోంది. నాసిక్ ప్రింటింగ్ ప్రెస్ నుంచి హర్యానా, జామ్‌వా రామ్‌గఢ్ మార్గంగా సికార్‌కు చేరిన ప్రశ్నాపత్రం , ఆ తర్వాత అక్కడి నుంచి జమ్మూకాశ్మీర్, బీహార్, కేరళ, ఉత్తరాఖండ్‌లకు వ్యాపించినట్టు అధికారులు అనుమానిస్తున్నారు.

700 మందికి పంపిణీ చేసిన రాకేశ్ కుమార్

కాగా డెహ్రాడూన్‌లో అరెస్టయిన రాకేశ్ కుమార్ మండావారియా దాదాపు 700 మంది విద్యార్థులకు ప్రశ్నాపత్రాన్ని పంపిణీ చేసినట్టు సమాచారం. అనంతరం ఆ పీడీఎఫ్ విస్త తంగా చక్కర్లు కొట్టడంతో పాటు ప్రింటెడ్ కాపీల రూపంలో కూడా విక్రయించబడినట్టు సమాచారం. హర్యానాలో పేపర్ విక్రయించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న యశ్ యాదవ్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో కూడా ఈ కేసుకు సంబంధించి ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో నీట్ పరీక్ష లీక్ వ్యవహారంలో ఇప్పటికీ ఐదుగురు అరెస్టయ్యారు. ఈనెల 3న నిర్వహించిన నీట్ యూజీ 2026 పరీక్షను కేంద్ర ప్రభుత్వం అనుమతితో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) మంగళవారం రద్దు చేసిన విషయం విదితమే. అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కేంద్రం ఆదేశించడంతో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కొత్త పరీక్ష తేదీలను 7 నుంచి 10 రోజుల్లో ప్రకటిస్తామని ఎన్‌టీఏ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో సీబీఐ క్రిమినల్ కుట్ర, మోసం, నమ్మకద్రోహం, సాక్ష్యాల ధ్వంసం తదితర అభియోగాలతో కేసు నమోదు చేసింది. అలాగే అవినీతి నిరోధక చట్టం, పబ్లిక్ ఎగ్జామినేషన్ ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్ యాక్ట్-2024 కింద కూడా కేసులు నమోదు చేసింది.రాజస్తాన్ పోలీసుల ఎస్ఓజీ స్వాధీనం చేసుకున్న "కెమిస్ట్రీ గెస్ పేపర్"లో ఉన్న 410 ప్రశ్నల్లో దాదాపు 120 ప్రశ్నలు అసలు పరీక్షలో వచ్చినట్టు ప్రాథమిక విచారణలో తేలిందని అధికారులు తెలిపారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...

పాపన్నపేట, మే14, విజన్ ఆంధ్ర జీవితంపై విరక్తి చెంది యాసిడ్ సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన కోట నారాయణ(58) గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు.పక్షవాతం కారణంగా ఏ పని చేసుకోలేక పోతున్నానని అంటూ తరచూ చనిపోతా కుటుంబీకులతో బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన నారాయణ ఈనెల 10న రాత్రి సమయంలో ఇంట్లో ఉన్న యాసిడ్ సేవించి గట్టిగా అరవడంతో కుటుంబీకులు అడగడంతో యాసిడ్ సేవించానని తెలిపాడు.చికిత్స నిమిత్తం అతన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు.మృతుడి కొడుకు రాములు ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# జిల్లాకే ఆదర్శం కలమడుగు ఉన్నత పాఠశాల

**- ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించండి : డీఈఓ యాదయ్య**

జన్నారం, మే 14 (విజన్ ఆంధ్ర) : ప్రైవేట్ పాఠశా లలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధిస్తున్నారన తల్లిదండ్రులు తమ పిల్ల ల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా వి ద్యాధికారి యాదయ్య సూచించారు. గురువారం రోజున జన్నారం మండలంలోని కలమడుగు గ్రా మంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం లో డీఈఓ యాదయ్య మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాకే కలమడుగు ఉన్నత పాఠశాల ఆదర్శంగా ని లిచిందని ఆయన అన్నారు. గత అకాడమిక్ సంవ త్సరంలో ఎన్ఎంఎంఎస్ లో అదేవిధంగా 2025–26 పదవ తరగతి ఫలితాలలో జిల్లాలో ద్వితీయ స్థానం పొందిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని నా ణ్యమైన విద్య, ఉచిత భోజనం, యూనిఫామ్స్, బు క్స్, టెక్స్ట్ బుక్స్, అందించడంతో పాటు పాఠశాల ల్లో లాబ్స్, లైబ్రరీ, కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎడ్యుకేషన్,స్పోర్ట్స్ ,గేమ్స్, కో కల్చరల్ ప్రోగ్రామ్స్, స్కాలర్ షిప్ మొదలైన సౌకర్యాలు ఉ న్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. అనంతరం ఎఫ్ ఆర్ ఎస్ లో ఉత్తమ హాజరు శా తం గల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజ మౌళిని డీఈఓ అభినందించి ఆయనకు ప్రశంస పత్రాన్ని అందించి సన్మానించారు.



అదేవిధంగా ఎన్ ఎం ఎం ఎస్ లో, పదవ తరగతిలో ఉత్తమ ఫ లితాలను సాధించడానికి కృషి చేసిన ప్రధానోపా ధ్యాయులు, ఉ పాధ్యాయ బృందాన్ని ఉత్తమ హాజ రు శాతం గల విద్యార్థులను, వారి తల్లిదండ్రులను డీఈఓ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్, చైర్మన్ సునీత, ఎంఈ ఓ విజయ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రు లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ మొదటి దశ సీట్ల కేటాయింపులు పూర్తి

**దోస్త్ మొదటి దశ సీట్ల కేటాయింపులు పూర్తి**

**- 56,147 మంది విద్యార్థులకు సీట్లు**

**- తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి వెల్లడి**

హైదరాబాద్, మే 14 (విజన్ ఆంధ్ర) : డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ దోస్త్ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫేజ్–× సీట్ల కేటాయింపులను తెలంగాణ ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 56,147 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు టీజీ సీహెచ్ఈ చైర్మన్ మరియు దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ ప్రకటనను కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీమతి ఎ. శ్రీదేవసేన, ఐఏఎస్ సమక్షంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా ఫేజ్–×లో సీట్లు పొందిన విద్యార్థులకు అధికారులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ ప్రవేశాలను పార దర్శకంగా, సులభ తరంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

ఫేజ్–× ముఖ్య గణాంకాలు ఈ విధంగా వున్నాయి. మొత్తం నమోదు చేసుకున్న అభ్యర్థులు : 84,610 కాగా, ఆధార్ ఓటీపీ ద్వారా నమోదు : 78,556, దోస్త్ యాప్ ద్వారా నమోదు : 4,685, మీ సేవ బయోమెట్రిక్ ద్వారా నమోదు : 1,369, వెబ్ ఆప్షన్లు ఇచ్చిన అభ్యర్థులు : 61,543. సీట్లు పొందిన అభ్యర్థులు : 56,147, పరిమిత వెబ్ ఆప్షన్ల వల్ల సీట్లు రాని వారు : 5,396, ప్రాధాన్యతల వారీగా కేటాయింపులు, మొదటి ప్రాధాన్యతలో సీట్లు పొందిన వారు : 36,634, ఇతర ప్రాధాన్యతల్లో సీట్లు పొందిన వారు : 19,513 ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

కోర్సుల వారీగా వున్న సీట్ల పరిశీలించినట్లయితే.. ఆర్ట్స్ : 8,415, కామర్స్ : 23,214, లైఫ్ సైన్సెస్ : 9,815, ఫిజికల్ సైన్సెస్ : 14,394, ఇతర కోర్సులు : 309 వున్నాయి. అదేవిధంగా భాషా మాధ్యమాల వారీగా చూసినట్లయితే ఇంగ్లీష్ మీడియం : 54,608, తెలుగు మీడియం : 1,131, ఉర్దూ మీడియం : 396, హిందీ మీడియం : 07, అరబిక్ మీడియం : 05, విద్యార్థుల వారీగా విద్యార్థులు : 19,845, విద్యార్థినులు : 36,302.

ఈ ఏడాది దోస్త్ ప్రత్యేకతలు.... మొత్తం కళాశాలలు : 777, అందుబాటులో ఉన్న కోర్సులు : 409, మొత్తం సీట్లు : 3,60,709, అభ్యర్థులు ఇచ్చిన వెబ్ ఆప్షన్లు : 3,35,312, జీరో అలాట్‌మెంట్ కళాశాలలు : 79.

విద్యార్థులకు కీలక సూచనలు :

సీట్లు పొందిన అభ్యర్థులకు మొబైల్ ఫోన్‌కు సమాచారం పంపబడుతుందని అధికారులు తెలిపారు. మే 15 నుంచి 23 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. అవసరాన్ని బట్టి రూ.500 లేదా రూ.1,000 ఫీజు చెల్లించి సీటును రిజర్వ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మరియు విశ్వ విద్యాలయ కళాశాలల్లో ఈ పాస్ అర్హత కలిగిన విద్యార్థులకు ఫీజు మినహాయింపు ఉంటుందని, సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయని అభ్యర్థుల సీట్లు రద్దు చేయబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా ఫేజ్–×× షెడ్యూల్ రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్లు మే 15 నుంచి 26 వరకు ఫేజ్–×× సీట్ అలాట్ మెంట్ మే 30 వరకు ఫేజ్–××లో స్లైడింగ్ అవకాశమూ ఉ ంటుందని అధికారులు వెల్లడించారు. విద్యార్థులు తమ లాగిన్‌లో వివరాలు పరిశీలించి, నిర్ణీత గడువులోపు సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని సూచించారు.

# జమ్ములమ్మ భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**ట్రాఫిక్ జామ్ సమస్యలను అధిగమించాలి**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల మే 14 (విజన్ ఆంధ్ర) : జమ్ములమ్మ ఆలయ పరిసరాల్లో భారీగా చెత్త పేరుకుపోవడంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రత్యేక కార్యాచరణతో పరిశుభ్రతకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జమ్ములమ్మ ఆలయం వద్ద ఉన్న టెంట్ హౌస్ యజమానులు, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జమ్ములమ్మ ఆలయానికి ప్రతి మంగళవారం వేలాదిగా భక్తులు తరలి వస్తుంటారని టెంట్లు అద్దెకు ఇచ్చి ఆదాయాన్ని పొందే యజమానులు అక్కడి పరిసరాల్లో పేరుకుపోయే చెత్తను తరలించేందుకు తమ వంతుగా సహకరించాలన్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులు వాడేసిన విస్తర్లు, గ్లాసులు, తదితర వ్యర్థాలతో అపరిశుభ్రత కారణంగా రోగాలు వ్యాపించే



ప్రమాదం ఉందన్నారు. సమీపంలోని జమ్ములమ్మ రిజర్వాయర్ లో కూడా గాలికి వ్యర్థాలు కలిసిపోయి నీరు కలుషితం అవుతుందన్నారు. కుక్కలు, పందులు పరిసరాల్లో తిరుగుతుండడంతో భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. టెంట్ హౌస్ యజమానులు ఒక కమిటీగా ఏర్పడి చెత్త తీసివేసేందుకు సిబ్బందిని నియమించుకోవాలని లేని పక్షంలో మున్సిపాలిటీకి రుసుములు చెల్లించాల్సిందిగా ఆదేశించారు. జమ్ములమ్మ ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉండాలంటే ప్రత్యేక సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు చెత్తను తీసివేయాలన్నారు. భక్తులు టెంట్ లను క్రమ పద్ధతిలో వేసుకునేలా ప్రత్యేక కార్యాచరణ అవసరమని అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. జమ్ములమ్మ ఆలయానికి వచ్చే భక్తులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్ జామ్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, సమస్యను అధిగమించడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. సిట్టింగ్ అనుమతులు లేని మద్యం దుకాణాల వద్ద ఎవరైనా మద్యపానం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అబ్కారి శాఖ అధికారికి సూచించారు. బెల్టు దుకాణాలు, కల్తీ కల్లు విక్రయాలపై కూడా నిఘా ఉంచాలన్నారు. జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు, గోడపత్రికలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రహదారులు ఆక్రమించి ఏర్పాటు చేస్తున్న డబ్బాలను తొలగించాలని, జంక్షన్ లలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, శానిటరీ ఇన్స్పెక్టర్ మన్సూర్, గద్వాల గ్రామీణ ఎస్సై శ్రీకాంత్, ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతన్న సంక్షేమమే ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వలక్ష్యం

**- బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నారిశెట్టి సుప్రజ**




బద్వేలు, మే 14 (విజన్ ఆంధ్ర) దేశవ్యాప్తంగా 2026-27 సంవత్సరానికి సంబంధించిన 14 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను పెంచుతూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నదని రైతుల ఆదాయాన్ని పెంచుతూ, వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేస్తూ, "ఆత్మనిర్భర్ కృషి" దిశగా భారత్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్తున్న చారిత్రాత్మక నిర్ణయం ఇది. అని బద్వేలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తున్నారని.ఖరీఫ్‌లో 14 రకాల పంటలకు మద్దతు దర పెంచి కేంద్రం రైతులకు తోడ్పాటు ఇచ్చిందన్నారు సాధారణ వరికి మీఖా: క్వింటాకు ?72 పెంపుతో ?2,441 వరి: ?2,461,సన్ ఫ్లవర్ ?622 పత్తి ?557 ,నువ్వులు: ?500 కేంద్ర ప్రభుత్వం పెంచి దేశవ్యాప్తంగా రైతులకు ఎంతో మేలు చేశారని ఆమె కొనియాడారు

# జనగణన విధానాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

కల్లూరు, మే 14(విజన్ ఆంధ్ర ) సెన్సెస్ ప్రక్రియలో భాగంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సి హెచ్ రాజశేఖర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమారేటర్లు ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారో పరిశీలించడం జరిగింది. ప్రజల వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేసి ప్రభుత్వానికి సరైన గణాంకాలు అందేలా పనిచేయాలని ఆయన సూచించారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే ప్రజలు కూడా సహకరించి సరైన సమాచారం అందించాలని కమిషనర్ కోరారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 1 కోటి 72 లక్షలతో సిరికొండ కేజీబీవీ మరమ్మతులకు భూమి పూజ

**కేజీబీవీలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత మాది**

**చదువుకొని ఉన్నత స్థాయిలకు చేరే బాధ్యత మీది**

**వంటగదిని పరిశీలించి విద్యార్థినీలతో భోజనం చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**




సిరికొండ, మే 14 , (విజన్ ఆంధ్ర) ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి రూ. 1 కోటి 72 లక్షలతో మరమ్మతుల కొరకు భూమి పూజ చేశారు. అదేవిధంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని, పిల్లలు మంచి బోధన పొంది ఉన్నత స్థాయిలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవి తరగతిలో మంచి ఉత్తీర్ణత శాతన్ని సాధించిన విద్యార్థినిలకు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**చేసిన జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు**

దమ్మపేట మే 14,(విజన్ ఆంధ్ర ) దమ్మపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, కాంటాల పరిస్థితులను పరిశీలించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రైతులు ధాన్యాన్ని శుభ్రపరిచి తీసుకురావడం, తేమ శాతం ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గత రెండు రోజులుగా లారీలు అందుబాటులో లేకపోవడంతో సుమారు 3 వేల బస్తాల ధాన్యం కాంటాల వద్ద పేరుకుపోయిందని సెంటర్ ఇన్‌చార్జ్ వివరించారు. దీనిపై స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారితో ఫోన్‌లో మాట్లాడి అత్యవసరంగా మూడు లారీలను పంపించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

ఈ తనిఖీలో అశ్వరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి. రవికుమార్, దమ్మపేట మండల వ్యవసాయ అధికారి, పీపీసీ సెంటర్ ఇన్‌చార్జ్ పోలారావు, ఏఈఓ ఆరేపల్లి సతీష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బడిబాట విద్య వారోత్సవాలు

## --పాల్గొన్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.

తాండూరు మే 14 (విజన్ ఆంధ్ర) ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా తాండూర్ లో విద్యా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ నెంబర్ వన్ పాఠశాలలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థ ను ప్రతిష్ట పరిచేందుకు విద్య వారోత్సవాలు దోహదపడతాయని అన్నారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల కనీస సౌకర్యాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిస్తే తగిన ఏర్పాట్లకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం తాండూర్ ప్రాంతంలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు- శీల్డులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తాండూరు మండల తహసిల్దార్, సాయిపూర్ ప్రభుత్వ నెంబర్ వన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దోస్త్ మొదటి దశ సీట్ల కేటాయింపులు పూర్తి

**- 56,147 మంది విద్యార్థులకు సీట్లు**

**- తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి వెల్లడి**

హైదరాబాద్, మే 14 (విజన్ ఆంధ్ర) : డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ దోస్త్ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫేజ్-× సీట్ల కేటాయింపులను తెలంగాణ ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 56,147 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు టీజీ సీహెచ్ఈ చైర్మన్ మరియు దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ ప్రకటనను కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీమతి ఎ. శ్రీదేవసేన, ఐఏఎస్ సమక్షంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా ఫేజ్-×లో సీట్లు పొందిన విద్యార్థులకు అధికారులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ ప్రవేశాలను పార దర్శకంగా, సులభ తరంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

ఫేజ్-× ముఖ్య గణాంకాలు ఈ విధంగా వున్నాయి. మొత్తం నమోదు చేసుకున్న అభ్యర్థులు : 84,610 కాగా, ఆధార్ ఓటీపీ ద్వారా నమోదు : 78,556, దోస్త్ యాప్ ద్వారా నమోదు : 4,685, మీ సేవ బయోమెట్రిక్ ద్వారా నమోదు : 1,369, వెబ్ ఆప్షన్లు ఇచ్చిన అభ్యర్థులు : 61,543.

సీట్లు పొందిన అభ్యర్థులు : 56,147, పరిమిత వెబ్ ఆప్షన్ల వల్ల సీట్లు రాని వారు : 5,396, ప్రాధాన్యతల వారీగా కేటాయింపులు, మొదటి ప్రాధాన్యతలో సీట్లు పొందిన వారు : 36,634, ఇతర ప్రాధాన్యతల్లో సీట్లు పొందిన వారు : 19,513 ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

కోర్సుల వారీగా వున్న సీట్ల పరిశీలించినట్లయితే.. ఆర్ట్స్ : 8,415, కామర్స్ : 23,214, లైఫ్ సైన్సెస్ : 9,815, ఫిజికల్ సైన్సెస్ : 14,394, ఇతర కోర్సులు : 309 వున్నాయి. అదేవిధంగా భాషా మాధ్యమాల వారీగా చూసినట్లయితే ఇంగ్లీష్ మీడియం : 54,608, తెలుగు మీడియం : 1,131, ఉర్దూ మీడియం : 396, హిందీ మీడియం : 07, అరబిక్ మీడియం : 05, విద్యార్థుల వారీగా విద్యార్థులు : 19,845, విద్యార్థినులు : 36,302.

ఈ ఏడాది దోస్త్ ప్రత్యేకతలు.... మొత్తం కళాశాలలు : 777, అందుబాటులో ఉన్న కోర్సులు : 409, మొత్తం సీట్లు : 3,60,709, అభ్యర్థులు ఇచ్చిన వెబ్ ఆప్షన్లు : 3,35,312, జీరో అలాట్‌మెంట్ కళాశాలలు : 79.

విద్యార్థులకు కీలక సూచనలు :

సీట్లు పొందిన అభ్యర్థులకు మొబైల్ ఫోన్‌కు సమాచారం పంపబడుతుందని అధికారులు తెలిపారు. మే 15 నుంచి 23 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. అవసరాన్ని బట్టి రూ.500 లేదా రూ. 1,000 ఫీజు చెల్లించి సీటును రిజర్వ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మరియు విశ్వ విద్యాలయ కళాశాలల్లో ఈ పాస్ అర్హత కలిగిన విద్యార్థులకు ఫీజు మినహాయింపు ఉంటుందని, సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయని అభ్యర్థుల సీట్లు రద్దు చేయబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా ఫేజ్-×× షెడ్యూల్ రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్లు మే 15 నుంచి 26 వరకు ఫేజ్-×× సీట్ అలాట్ మెంట్ మే 30 వరకు ఫేజ్-××లో స్లైడింగ్ అవకాశమూ ఉ ంటుందని అధికారులు వెల్లడించారు. విద్యార్థులు తమ లాగిన్‌లో వివరాలు పరిశీలించి, నిర్ణీత గడువులోపు సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని సూచించారు.

## వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న కలెక్టర్ సుమంత్ కుమార్

చిత్తూరు మే 14 విజన్ ఆంధ్ర ప్రతినిధి చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్ ఈరోజు తవణంపల్లి మండలం యాదగిరి వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుని క్షేత్రంలో ఈ చైర్మన్ కార్యాలయంల వివిధ అభివృద్ధి పనుల గురించి ప్రామిస్ చేశారు ముఖ్యంగా ఈ అర్ధగిరి క్షేత్రంలో జరుగుతున్న గిరి ప్రదర్శన పనులను అలాగే భక్తుల సౌకర్యార్థం అన్నదాన సత్ర క్యూలైన్లు ఆధునికరణంతో అభివృద్ధి చేయాలని ముఖ్యంగా స్వామివారి చెంత జరుగుతున్న అభివృద్ధి పనులను భక్తులు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని ఆయన భక్తులను కోరారు అనంతరం అర్ధగిరి వీరాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ రఘుపతి ఈవో మునిశేఖర్ దర్శన ఏర్పాట్లు చేసి దృశ్యా లా వా తో సంస్కరించి స్వామివారి పుష్కరిణి తీర్థము ప్రసాదాలు అందజేశారు కలెక్టర్ వారి వెంట అధికారులు అనధికారులు పాల్గొన్నారు

## టేకు చెట్లను నరికివేత కేసులో నిందితులకు రిమాండ్.




జన్నారం, మే 14 (విజన్ ఆంధ్ర) : కవ్వాల్ పులుల అభయారణ్యంకు చెందిన జన్నారం రేంజ్ లోని, చింతగూడ బీట్ పరిధిలో అక్రమ టేకు చేటు నరి కివేత కేసులో నిందితులు సట్ల రాజన్న, కొమిరే రా జం, ఆర్ పోషం, మైనేని సురేష్ లను గురువారం రోజున లక్షటిపేట న్యాయస్థానంలో హాజరు పరచ గా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు జన్నారం రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉ దయం విశ్వసనీయ సమాచారం మేరకు డాగ్ స్క్వాడ్ టీమ్ మరియు సంబంధిత చింతగూడ సె క్షన్ సిబ్బంది నిందితులను పట్టుకున్నట్లు తెలిపా రు. నిందితులు ఇతరులతో కలిసి రాత్రి వేళల్లో అ డవిలోకి ప్రవేశించి టేకు చెట్లను అక్రమంగా నరికి కలపను విక్రయించినట్లు ఒప్పుకున్నారని అన్నా రు. అటవీ సంపదను నాశనం చేసే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని కొనసాగుతాయని ఆ యన హెచ్చరించారు. ఈ దాడిలో డాగ్ స్క్వాడ్ బీట్ ఆఫీసర్ ఎల్.అనిల్ నాయక్, చింత గూడ సెక్షన్, బీట్ ఆఫీసర్లు బి. భోజ నాయక్,కృష్ణా రావు,వెంకటేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సింగరాయపేట గ్రామంలో

## టిబి వ్యాధిపై అవగాహన

జన్నారం, మే 14 (విజన్ ఆంధ్ర) : సింగరాయ పేట గ్రామంలో వైద్య సిబ్బంది టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీబీ ముక్త్ భారత్ అ భియాన్ కార్యక్రమంలో భాగంగా జన్నారం మండ లంలోని సింగరాయపేట గ్రామంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ వ్యాధి గురి కాకుండా ఉండాలంటె ధూమపానం, మద్యపానం, చెడు వ్యసనాలు మానాలని సూచిం చారు. వ్యాధికి గురైనపుడు తీసుకోవాల్సి చికిత్స గురించి తెలియజేయసి పలువురుకి ఎక్స్రేలు, తే మడ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొడసం రజిత రామ్ పాల్, ఉపసర్పంచ్ బట్టు వరలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి నవనీల, హెల్త్ అసిస్టెంట్ లు కొల్లూరి కమలాకర్, ఎండి రషీద్, పద్మ ఎక్స్రే టెక్నీషియన్ రాజేష్, లింక్ వర్కర్ సుధారాణి,ఆశా కార్యకర్తలు తిరుమల, సుజాత, సుమలత గ్రామ ప్రజలు పాల్గొ న్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15నుండి రెండో విడత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

బెల్లంపల్లి, మే 14 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిగ్రీ రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. మొదటి విడత అనంతరం మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 25వ తేదీ వరకు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ఈ విద్యా సంవత్సరంలో కళాశాలలో పలు కొత్త కోర్సులు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా బిఏ ఆనర్స్‌తో పాటు ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఏఈడిపి కోర్సులు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. బీకాం ఈ-కామర్స్, బీకాం బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ), బీఎస్సీ హార్టికల్చర్ అండ్ ల్యాండ్‌స్కేపింగ్, బీఎస్సీ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ వంటి కోర్సులకు మంచి ఆదరణ లభించే అవకాశముందని తెలిపారు.

అదనంగా బీఏ జనరల్, బీకాం టాక్సేషన్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్, బీఎస్సీ బీజెడ్‌సీ, బీఎస్సీ ఎంపీసీ తదితర కోర్సుల్లో కూడా సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అరుదుగా లభించే ఆధునిక కోర్సులను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అందిస్తున్నదని, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాలను లేదా 9959269975 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

### ఉద్యమాన్ని మోసం చేస్తున్నారా?

# మల్లంపల్లి మండలానికి కార్యాలయాలు ఎక్కడ!

**నోటిఫికేషన్‌లు, గెజిట్‌లు మాత్రమేనా? నేలమీద అమలు శూన్యం**

**- ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

మల్లంపల్లి, మే 15 ( విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా మల్లంపల్లి మండలం ఏర్పాటు కోసం సంవత్సరాల పాటు సాగిన ప్రజా ఉద్యమం చివరికి ఫలించినప్పటికీ, ఆ ఫలితాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. 2023 సెప్టెంబర్ 23న ప్రాథమిక నోటిఫికేషన్, 2024 నవంబర్ 28న జి.ఓ నెం.125 ద్వారా ఫైనల్ గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం, ఇప్పటికీ మండలానికి పూర్తి స్థాయి కార్యాలయాలు ఏర్పాటు చేయకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.

కాగితం మీద నిర్ణయాలు తీసుకోవడం ఒక్కటే సరిపోదని, నేలమీద అమలు లేకపోతే అవి ప్రజలకు ఉపయోగం లేని వాగ్దానాలుగానే మిగిలిపోతాయని స్థానికులు మండిపడుతున్నారు. ప్రస్తుతం వివిధ శాఖల కార్యాలయాలు తాత్కాలిక భవనాల్లో చెల్లాచెదురుగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పని కోసం కూడా ఎన్నో కార్యాలయాలు తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇంటిగ్రేటెడ్ మండల భవనం నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం, ఫైళ్ల ప్రాసెసింగ్ ఆలస్యం, సేవలందించడంలో జాప్యం కలిపి కొత్త మండలం లక్ష్యాలను నీరుగార్చుతున్నాయని అంటున్నారు.



ఈ సందర్భంగా మల్లంపల్లి మండలం సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు ఘాటుగా స్పందిస్తూ,

"మండలం కోసం ప్రజలు పోరాడారు, త్యాగాలు చేశారు. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం నోటిఫికేషన్‌లు, గెజిట్‌లతో ప్రజలను మోసం చేస్తోంది. వెంటనే ఇంటిగ్రేటెడ్ మండల భవనం నిర్మించి అన్ని కార్యాలయాలను ఒకేచోట ఏర్పాటు చేయకపోతే మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతాం," అని హెచ్చరించారు.

మొత్తానికి, ఉద్యమ ఫలితంగా సాధించిన మల్లంపల్లి మండలం ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు దశకు రాకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోందని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

### మేడిపల్లి ఎస్ఐ పి .శ్రీనివాస్

బోడుప్పల్,మే 14(విజన్ ఆంధ్ర): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ పి. శ్రీనివాస్ అన్నారు. గురువారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ ఆకృతి టౌన్ షిప్ లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న



టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని, ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తిరుపతి,ఎఎస్ఐ శ్రీశైలం,లక్ష్మీనగర్ కాలనీ అమర్ లింగారెడ్డి,టౌన్ షిప్ వాసులు పాల్గొన్నారు.

